## జాన్సన్ నాయక్‌ను గెలిపించాలి



వాయిపేట్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇచ్చోడ(సిరికొండ), నవంబర్ 5: ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు ఆదివారం సిరికొండ మండలంలోని వాయిపేట్, రాంనగర్, చింతగూడ, బోరింగ్‌గూడ, సాత్‌మోరి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను వివరించారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు జాదవ్ దినేశ్, పిట్ల విజయ్‌కుమార్, పెందూర్ భగవంత్‌రావ్, శంకర్ పటేల్, నాగోరావ్, హరిప్రసాద్ పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద తనిఖీలు

సోనాల, నవంబర్ 5 : సోనాల మండలం ఘన్‌పూర్ గ్రామంలోని అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులు ఆదివారం వాహనాలు తనిఖీ చేశారు. మహారాష్ట్ర నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్ఐ లోభానంద్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున మద్యం, నగదు, మత్తు పదార్థాల వంటివి అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తనిఖీల్లో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ నాందేవ్, గోపిచంద్, విఠల్ సింగ్, పంచాయతీ రాజ్ శాఖ అధికారి రఘువీర్ రెడ్డి ఉన్నారు.

# తెలంగాణ సమగ్ర అభివృద్ధికి కేసీఆర్ భరోసా

- బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్
- ముక్రా(బీ) గ్రామంలో ఇంటింటి ప్రచారం



జాదవ్ అనిల్‌ను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇచ్చోడ, నవంబర్ 5 : తెలంగాణ సమగ్ర అభివృద్ధి, సబ్బండ వర్గాల సంక్షేమానికి కేసీఆర్ భరోసాగా ఉన్నారని బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ అన్నారు. ఆదివారం మండలంలోని ముక్రా(బీ) గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. పార్టీ మ్యానిఫెస్టోను వివరిస్తూ, కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌కు బ్రహ్మరథం పట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల అభ్యున్నతికి పాటుపడుతూ నిరంతరం శ్రమిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మల ప్రీతమ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు ముండే పాండు, మాజీ మండలాధ్యక్షుడు మెరాజ్ అహ్మద్, ఎంపీటీసీ గాడ్గె సుభాష్, సర్పంచ్ మారుతి, పవార్ జనార్దన్, సలీం, నజీర్, ఖారే సంజీవ్, ఖారే శంకర్, ప్రహ్లాద్, దిలీప్, మహేందర్, నావాజ్, పీఏసీఎస్ డైరెక్టర్ బద్దం పురుషోత్తం రెడ్డి, ఉపసర్పంచ్ శివాజీ, బీఆర్ఎస్ నాయకులు సాబీర్, మాతిన్, సుభాష్ పాటిల్, మాజీ జడ్పీటీసీ కృష్ణకుమార్, శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ దయాకర్ రెడ్డి, పాండురంగ్, శివ, రవి, గంగాధర్, గణేశ్, మహేశ్, నంద కిశోర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో కాంగ్రెస్ నాయకులు చేరిక

ఇచ్చోడ, నవంబర్ 5 : మండలంలోని ఎల్లమ్మ గూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ నుంచి అజీస్, ఎస్‌కే హసాన్, జైహుద్దీన్, మోహిజ్, జావిత, రఫీ, కలీం, బసీర్, మతిన్, నజీర్, ఇస్మాయిల్‌తో పాటు 80 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ దేవన్న, రాజు, సురేందర్ గౌడ్, ఎం మల్లేశ్, ఫేరోజ్ పాల్గొన్నారు.



సోనాలలో కారు గుర్తుకు ఓటేయాలని వృద్ధురాలిని అభ్యర్థిస్తున్న సర్పంచ్ సదానందం, నాయకులు



బజార్‌హత్నూర్: నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# జోరందుకున్న బీఆర్ఎస్ ప్రచారం

సోనాల,నవంబర్ 5 : మండలంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరందుకున్నది. ఆదివారం సోనాలలో సర్పంచ్ సదానందం, నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, జీవన్, శ్రీధర్ రెడ్డి, సంతోష్, రాజన్న, రవి, గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

**అంతపూర్‌లో..**

బజార్‌హత్నూర్, నవంబర్ 5 : మండలంలోని అంతపూర్ గ్రామంలో బోథ్ ఎమ్మెల్యేగా జాదవ్ అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. కాంగ్రెస్, బీజేపీ, నాయకులు మాయ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. గ్రామంలో అందరూ ఏకగ్రీవంగా కారు గుర్తుకే ఓటు వేస్తామని నినాదించారు. కార్యక్రమంలో గ్రామ పటేల్ హీరలాల్, మాజీ ఎంపీపీ మనుకు, నాయకులు నానం రమణ, భూమన్న, అల్కె గణేశ్, సూది నందు, చట్ల ఉత్తమ్, కొత్త శంకర్, బలిరాం, జయవంత్ రావ్, బొడ్డు భోజన్న పాల్గొన్నారు.



భీంపూర్: అంగడిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**భీంపూర్‌లో..**

భీంపూర్,నవంబర్ 5 : భీంపూర్‌లో జడ్పీటీసీ కుమ్ర సుధాకర్, వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న, బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య, నాయకులు జాదవ్ అనిల్ గెలుపు కోసం ముమ్మరం ప్రచారం నిర్వహించారు. అంగడిలో చిరువ్యాపారులు, వినియోగదారులకు అభివృద్ధి పనులు, పథకాలు వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కన్వీనర్ అనిల్, నాయకులు నరేందర్‌యాదవ్, షేక్ అఫ్రోజ్, ధరమ్‌సింగ్, రాథోడ్ ఉత్తమ్, సంతోష్, సర్పంచ్‌లు మడావి లింబాజీ, బాదర్, కరీం, కృష్ణ, వేణు, అజయ్, ఉపసర్పంచ్‌లు జాదవ్ రవీందర్, నరేందర్‌రెడ్డి, వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

భీంపూర్, నవంబర్ 5 : మండలంలోని 26 గ్రామ పంచాయతీలు, అనుబంధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా ప్రతినిధి గడ్డం లస్మన్న, మండల కన్వీనర్ నాగయ్య పాల్గొన్నారు.

## గుస్సాడీ సంబురాలు షురూ

బోథ్, నవంబర్ 5 : ఆదివాసీ గిరిజన గూడేల్లో గుస్సాడీ సంబురాలు మొదలయ్యాయి. ఆదివారం కోడల్ దేవుళ్లకు పూజలు చేయడంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. బోథ్ మండలంలోని అందూర్, మందబొగుడ, నాగాపూర్, చింతగూడ, పట్నాపూర్, నిగిని, వజ్జర్, పార్డీ (బీ), పార్డీ (కే), గొల్లాపూర్, బాబెర, లక్ష్మీపూర్, నక్కలవాడ, రేండ్లపెల్ల, నేరేడుపల్లె, నేరేడుపల్లెగూడ, కంటెగాం, సాంగ్వి, రాజన్నపల్లె, టివిటి, పరుపులపల్లె, మామిడిగూడెం గ్రామాల్లో ఉత్సవాలు మొదలయ్యాయి. ఆయా గ్రామాల్లోని పటేళ్ల ఇళ్ల ముందు ఉంచిన కోడల్ దేవుళ్లు, గుస్సాడీ టోపీలు, దుడ్లు, ఇతర వస్తువులకు మహిళలు పూజలు చేశారు. ఇండ్లలో తయారు చేసిన గారెలు, ఇతర వంటకాలను తీసుకువచ్చి నైవేద్యాలుగా సమర్పించారు. సాయంత్రం సమయాల్లో గుస్సాడీలు వేషదారణ చేశారు. కార్యక్రమాల్లో గ్రామాల పటేళ్లు, దేవరీలు, పూజారులు పాల్గొన్నారు.

## కోసుపటేల్ గూడలో ఘనంగా భోగి



ప్రత్యేక పూజలు చేస్తున్న ఆదివాసులు

ఇచ్చోడ(సిరికొండ), నవంబర్ 5: మండలంలోని కోసు పటేల్‌గూడలో ఆదివాసీ సంస్కృతీ సంప్రదాయాలతో భోగి పండుగ నిర్వహించారు. పటేల్ ఆధ్వర్యంలో పర్ర వెట్టే టోపీ, డప్పు, తుడుంకు ప్రత్యేక పూజలు చేసి గుస్సాడీ వేషదారణ వేసుకొని ఘనంగా నిర్వహించారు. వారం రోజుల పాటు దండారీ ఉత్సవాలు కొనసాగుతాయని తెలిపారు. సిరికొండ మండలం రిమ్మ గ్రామంలో సోమవారం నుంచి గుస్సాడీ ఉత్సవాలు ప్రారంభమవుతాయని రిమ్మ సార్‌మేడి అమృత్‌రావ్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పటేల్ కుమ్రం రావుజీ దేవరి, కుమ్రం జంగుబాపు, మహాజన్ కొరెంగ, కారొబారి కుమ్రం కోసెరావ్, లింబరావ్, లక్ష్మణ్, శివకుమార్, చందు, జంగు, రఘురాం, కేశవరావ్, కుమ్రం యాదవ్‌రావ్ పాల్గొన్నారు.

## విశ్వకర్మ బహిరంగ సభకు తరలిన విశ్వబ్రాహ్మణులు

బోథ్, నవంబర్ 5: హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహిస్తున్న విశ్వకర్మ బహిరంగ సభకు బోథ్ మండలానికి చెందిన విశ్వబ్రాహ్మణులు వాహనాల్లో తరలి వెళ్లారు. వెళ్లిన వారిలో విశ్వబ్రాహ్మణ సంఘం బోథ్ పట్టణ అధ్యక్షుడు రంగు రాజు, పెంట పాపేశ్, రూపేశ్, సంతోష్, మహేశ్, ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## కరపత్రాల ఆవిష్కరణ

ఇచ్చోడ, నవంబర్ 5 : ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఈ నెల 11వ తేదీన మాదిగ, ఉప కులాల విశ్వరూప మహాసభను నిర్వహిస్తున్నట్లు ఎంఎస్పీ సీనియర్ నాయకుడు కోడల స్వామి మాదిగ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మాదిగ, ఉపకులాల విశ్వరూప మహాసభ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభకు మండలం నుంచి పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అశోక్ మాదిగ, దుబ్బాక సుభాష్ మాదిగ, గోట్ముక్కల మధుకర్ మాదిగ, చిట్టి రవి మాదిగ, జన్నారపు సాయి మాదిగ, దుబ్బాక చందు, ముదుగు శ్రీను, మచ్చ గంగారాం, నీదురు భూమన్న, రమేశ్ పాల్గొన్నారు.